

న్యాల్‌కల్ : బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కేతకీ సంగమేశ్వర దేవస్థానం డైరెక్టర్ విఠల్‌రెడ్డి



న్యాల్‌కల్ : గంగ్వార్ గ్రామంలో మాణిక్‌రావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు



న్యాల్‌కల్ : హద్నూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

# పేదలకు 'కేసీఆర్' భరోసా

- జహీరాబాద్ నియోజకవర్గంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు
- మాణిక్‌రావును గెలిపించాలని పిలుపు



కోహీర్ : బడంపేట గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, నాయకులు

న్యాల్‌కల్/ కోహీర్, నవంబర్ 22 : జహీరాబాద్ శాసనసభ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. న్యాల్‌కల్ మండలం హద్నూర్, గంగ్వార్,చాల్కి, మామిడ్గి, మల్గి, మెటల్‌కుంట తదితర గ్రామాల్లో బుధవారం ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటు వేసి మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ అంజమ్మ, హద్నూర్ పీసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు షబ్బీర్‌ఖాన్, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మారుతీయాదవ్, ఆత్మకమిటీ డైరెక్టర్ రాజు, నాయకులు రాజ్‌కుమార్, మహేశ్, శేఖర్‌రెడ్డి, స్వామి దాస్, నింగప్ప, సంగారెడ్డి, తుక్కారెడ్డి, నిరంజన్‌రెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, అంజి, చంద్రశేఖర్, మునీరొద్దీన్, ఎల్లారెడ్డి, మాణిక్‌రెడ్డి, శ్రీపతి, తదితరులు పాల్గొన్నారు.

**కారు గుర్తుకు ఓటేసి మాణిక్‌రావును గెలిపించాలి**

కోహీర్ మండలం బడంపేట, కవేలి, మద్రి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో మాణిక్‌రావుకు మద్దతుగా ప్రచారాన్ని చేపట్టారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, ఆలయ కమిటీ చైర్మన్ మడుపతి రాజు, సొసైటీ చైర్మన్ స్రవంతిరెడ్డి, సర్పంచ్ కృష్ణ, నాయకులు నాగరాజు, కలీం, సందీప్, శివమూర్తిస్వామి, రఘుపతిరెడ్డి, లక్ష్మణ్, కిషన్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక**

కోహీర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉమర్ ఫారూఖ్, జహీర్, ఆశీష్‌తివారీ, మహ్మద్‌అలీ తదితరులు మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, కోహీర్ మండల అధ్యక్షుడు నర్సింహులు, మాజీ అధ్యక్షుడు ఉమర్ అహ్మద్, నాయకులు కలీం, సావూద్, సందీప్ పాల్గొన్నారు.



కోహీర్ : ఎమ్మెల్యేమాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



న్యాల్‌కల్ : చాల్కిగ్రామంలో మాణిక్‌రావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

## కాంగ్రెస్‌కు షాక్..!

- సొంత గూటికి చేరిన కేతకీ సంగమేశ్వర ఆలయ డైరెక్టర్ విఠల్‌రెడ్డి

జహీరాబాద్/ న్యాల్‌కల్, నవంబర్ 22 : మండలంలోని ముంగి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఝరాసంగం మండలకేంద్రంలోని కేతకీ సంగమేశ్వర దేవస్థానం డైరెక్టర్ విఠల్‌రెడ్డి 24 గంటలోపే సొంత గూటికి (బీఆర్ఎస్) చేరుకున్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన విఠల్‌రెడ్డి.. బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గ సమన్వయకర్త దేవీప్రసాద్‌రావు, సహకార సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ ఈదులపల్లి శివకుమార్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచులు మల్లారెడ్డి, అమీర్, నాయకులు మోహన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.







# ప్రజా ఆశీర్వాద సభకు తరలిరావాలి

- నేడు జహీరాబాద్‌లో సీఎం కేసీఆర్ సభ
- గ్రామాల్లో భారీగా జన సమీకరణ చేయాలి
- రాష్ట్ర బేవరేజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సమన్వయకర్త దేవీప్రసాద్‌రావు



న్యాల్ కల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న జహీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ దేవీప్రసాద్‌రావు

న్యాల్‌కల్, నవంబర్ 22 : జహీరాబాద్ పట్టణంలోని అల్లా ఫ్యాక్టరీ సమీపంలో గురువారం నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా తరలిరావాలని బేవరేజేస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కర్త దేవీప్రసాద్‌రావు కోరారు. న్యాల్‌కల్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ప్రజాప్రతినిధులు, కోఆర్డినేటర్లు, ముఖ్య నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు మద్దతుగా సీఎం కేసీఆర్ ప్రచారం చేస్తున్నారన్నారు. ఆశీర్వాదసభకు జన సమీకరణ చేపట్టాలని సూచించారు. సభకు ప్రజలను భారీగా తరలించి, సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మాణిక్‌రావు విజయానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ప్రచారం చేయాలని కోరారు. ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసేలా ఓటర్లను చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ సందర్భంగా న్యాల్‌కల్, హద్నూర్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, వైస్ ఎంపీపీ గౌసుద్దీన్, సర్పంచ్‌లు శివశంకరయ్యస్వామి, మారుతీయాదవ్, లక్ష్మి, నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, పాండురంగారావుపాటిల్, రాజేందర్‌రెడ్డి, బస్వరాజ్‌పాటిల్, సంగ్రాంపాటిల్, శివరాజ్, వెంకట్, శేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, ఇసాంపటేల్, నాగిశెట్టి, సంజీవ్, శివకుమార్‌స్వామి, గౌసొద్దీన్, మక్సుద్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.